జె.యన్.టి.యు ఫలితాలలో 9.85 యస్.జి.పి.ఏ తో రాష్ట్ర స్థాయిలో
సంచలనం సృష్టించిన యస్.బి.ఐ.టి.



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 7 | మార్చి | 2025 | పేజీలు : 4

## సీతారామ ప్రాజెక్ట్ నుంచి రాజీవ్ కెనాల్ కు
# గోదావరి జలాలు

## జూలూరుపాడు మండలం వినోభా నగర్ వద్ద రాజీవ్ కెనాల్ ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రెండు రాష్ట్రాలు నీటి కేటాయింపుల్లో అన్నదమ్ముల్లా ఉండాలి. ఇరు రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఇబ్బందులు లేకుండా నీళ్ళ పంపకాల కోసం ప్రయత్నం చేస్తున్నారు..సీతారామ ప్రాజెక్ట్ 11 వేల కోట్లు ఖర్చు చేసి మూడు పంప్ హౌస్ లు ఉన్నా నీళ్ళు రాని దుస్థితిలో రాజీవ్ కెనాల్ కు రూపకల్పన సీఎం రేవంత్ జిల్లా పర్యటనకు వచ్చినపుడు రాజీవ్ కెనాల్ ప్రతిపాదన. సీఎం రేవంత్ చొరవ తో వంద కోట్లు నిధులు మంజూరు చేయడంతో రాజీవ్ కెనాల్ నిర్మాణంసీతారామ కాలువల్లో గోదావరి నీళ్ళు చూసి రైతులు సంతోషం

మిగతా 2 లో..

### నాలుగు లైన్ల రహదారి అభివృద్ధి పనులకు
# శంకుస్థాపన

- రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరణ
- ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ముదిగొండ నుంచి వల్లభి వరకు నాలుగు లైన్ల రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి గురువారం శంకుస్థాపన చేసారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ముదిగొండ పట్టణ పరిధిలో ముదిగొండ నుంచి వల్లభి వరకు 5 కిలో మీటర్ల మేరకు ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల రహదారిని 28 కోట్ల రూపాయల ప్లాన్ నిధుల అంచనా వ్యయంతో నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ నిధులతో రహదారి విస్తరణతో పాటు డ్రైనేజి, ఫుట్ పాత్ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రోడ్లు, భవనాలు శాఖ ఎస్ఇ హేమలత, ఇఇ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, పాల్గొన్నారు.

మిగతా 2 లో..

### శరవేగంగా కోదాడ క్రాస్ రోడ్డు నుండి కరుణగిరి రోడ్డు
# డివైడర్ల మరమ్మత్తు పనులు

- శ్రీరామనవమిలోగా పూర్తి చేయాలి
- ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడాలి
- రోడ్డు ప్రమాదాల నివారణ కు చర్యలు తీసుకోవాలి
- ఆర్ అండ్ బి అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం రూరల్ మండలంలోని కోదాడ క్రాస్ రోడ్డు నుండి కరుణగిరి రోడ్డు వరకు రోడ్డు, డివైడర్లు చాలా వరకు దెబ్బతిన్నాయని, వాటి మరమ్మత్తు పనులను శ్రీరామనవమి

మిగతా 2 లో..



### కామన్ సర్వీస్ సెంటర్లతో ప్రజలకు
# విస్తృతంగా సేవలు

**జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ**
**కామన్ సర్వీస్ సెంటర్ వర్క్ షాప్ లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారిణి**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

కామన్ సర్వీస్ సెంటర్లతో ప్రజలకు విస్తృతంగా సేవలు అందుతాయని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. గురువారం జిల్లా రెవెన్యూ అధికారిణి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ వర్క్ షాప్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ అభివృద్ధి గ్రామ స్థాయిలో తీసుకుని వెళ్లేందుకు,

మిగతా 2 లో..

# ప్రజా సమస్యల పై పోరాటాలకు సిద్ధం కండి.

**సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్.**

**కూసుమంచి మార్చి 6 ప్రజా జ్యోతి**

రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల కొరకు పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సిపిఎం నాయకులకు, కార్యకర్తలకు సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో బిక్కసాని గంగాధర్ అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని చెప్పి ,నేటికీ సంవత్సరం కాలం గడిచిన ఇంతవరకు 6 గారెంటీలు ఎక్కడ సరిగ్గా అమల్లో లేవని, ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం 6 గ్యారంటీలను అమలు చేయాలని,ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైతు సమస్యలు పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా సమస్యలపై ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని రానున్న కాలంలో నిరంతరం పోరాటాలు చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల



కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, కర్ణబాబు, గన్యనాయక్, వెంకటేశ్వరరావు, వీరారెడ్డి, శ్రీను, వెంకన్న, నరసింహారావు, వెంగళరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు వసూలు చేయాలి

**గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి.**

**ఎంపీ ఓ,ఏం. రవీంద్ర ప్రసాద్.**

**కారేపల్లి, మార్చి 6,ప్రజా జ్యోతి :**

సింగరేణి మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో ఇంటి పన్ను బకాయిలు పూర్తిగా వసూలు చేయాలని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీ ఓ,ఏం. రవీంద్ర ప్రసాద్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో మంచినీటి ఎద్దడి బోర్ల పర్యవేక్షణ పారిశుధ్యం ఇతర అంశాలపై ముఖాముఖిగా కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ కొత్త తండా, గిద్దవారిగూడెం, రావోజి తండా పంచాయతీలలో నూరు శాతం ఇంటి పనులు వసూలు చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 41 పంచాయతీలలో 66% పైగా ఇంటి పనులు వసూలు అయినట్టు తెలిపారు. గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా ఆదాయ వనరులు పెంచుకునే క్రమంలో నూరు శాతం పన్నులు వసూలు చేయాలని కార్యదర్శులను కోరారు. కాగా నీటి సమస్య తలెత్తకుండా ఆయా పంచాయతీలలో నీటి డిమాండ్ దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి తీవ్రత



అధికంగా ఉండే సూచనలు ఉన్నాయి, ఈ క్రమంలో పంచాయతీలలో నీటి వనరులు పరిశీలించాలని తెలిపారు. గతంలో పనిచేసిన బోర్లతో పాటు అదనంగా పైపులు అవసరమనుకుంటే ఏర్పాటు చేసే విధంగా ఉండాలన్నారు. అదేవిధంగా పారిశుధ్యం పై నిర్లక్ష్యం వద్దని ఎప్పటికప్పుడు గ్రామాల్లో చెత్తాచెదారం తొలగించడంతోపాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలం పట్ల ముందస్తు కార్యచరణ ప్రణాళిక ఏర్పాట్లు

**సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

గత మూడు నెలల నుండి వేసవి కాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిపడా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని ఇనుగుర్తి శ్రీనివాసా చారీ, ఖమ్మం విద్యుత్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు . ఇందులో భాగంగా సర్కిల్ పరిధిలో 8 చోట్ల 33/ 11 కెవి సబ్ స్టేషన్లో అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్లు ( 5%వీఏా/3 వీఏా%) ఏర్పాటు చేశామని అలాగే 9 చోట్ల పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచామని తెలిపారు . ప్రకృతి వైపరీత్యాల సమయంలో గాని, మెయింటెనెన్స్ సమయంలో గాని, ఇతర కారణాల చేత గాని ఒక లైన్ లో లేదా సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన/నిలుపవలసిన సమయంలో ఆయా లైను లేదా సబ్ స్టేషన్ పరిధిలోగల విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైను(ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కొత్తగా 36 చోట్ల ఇంటర్ లింకింగ్ లైన్లను ఏర్పాటు చేశామని చెప్పారు . ఓవర్ లోడ్ పెరిగే అవకాశం ఉన్న చోట అదనపు ట్రాన్స్ఫార్మర్లను 191 క్షేత్ర స్థాయిలో నెలకొల్పామని 75 ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచామని తెలిపారు. బంచ్డ్ ఫీడర్లు ఉన్న చోట ఇప్పటి వరకు కొత్తగా విసిబీలు 11 పెట్టినామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వలన ఏర్పడే ఈదురుగాలులు , భారీ వర్షాలకు విద్యుత్ అంతరాయాలను వేగంగా పున్నరుద్ధరించేందుకు బ్రేక్ డౌన్ టీం లను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు . ట్రాన్స్ఫార్మర్లలో సరీసృపాల వలన షార్ట్



సర్క్యూట్ కాకుండా మోనోప్లాస్ట్ లు పెట్టామని ఇప్పటి వరకు 966 మోనోప్లాస్ట్ లు ఏర్పాటు చేశామని వివరించారు . మిగతా పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. పూర్తిగా వేసవికి సన్నద్ధం అయ్యామని ఎటువంటి అంతరాయాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. ముందస్తుగా వేసవి కార్యచరణ సిద్ధం చేసుకోవడం వలన ఇదంతా సాధ్యమైందని తెలిపారు .

# ఖమ్మం,పొద్దుటూరు, బోనకల్ మార్గంలో ప్రత్యేక బస్సులు

**ఖమ్మం డిఎం దినేష్ కుమార్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

గురువారం పొద్దుటూరు గ్రామంలో బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్టాపన మహోత్సవం జరుగుచున్నందున లిప్రయాణికుల సౌకర్యార్థం ఖమ్మం నుండి కొణిజర్ల, పొద్దుటూరు మీదుగా బోనకల్ వరకు గురువారం ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ ఖమ్మం డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.పొద్దుటూరు గ్రామంలో జరిగే బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొనే భక్తులు,ప్రయాణికులు ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.ఖమ్మం పాత బస్ స్టేషన్ నుండి ఉదయం 9:30 ఘంటలకు,మధ్యాహ్నం 12:30 గంటలకు,సాయంత్రం 15:30 గంటలకు,సాయంత్రం 18:30 గంటలకు ట్రిప్పులు బయలుదేరుతాయని అదేవిధంగా బోనకల్ నుండి ఉదయం 8:00 గంటలకు మరియు 11:00 గంటలకు, మధ్యాహ్నం 14:00 లకు, రాత్రి 20:00 గంటలకు ట్రిప్పులు బయలుదేరుతాయని ప్రకటించిన సమయాల ప్రకారం ప్రయాణికులు ప్రత్యేక బస్సుల సౌకర్యాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు

# ఈ నెల 12న పాత పార్సెల్ వేలం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



ఖమ్మం కొత్త బస్టాండ్ లో గల కార్గో పార్సిల్ కొరియర్ సర్వీస్ కౌంటర్లో తీసుకెళ్లని వస్తువులను వేలంపాట నిర్వహించనున్నట్లు టిజి ఎస్ఆర్టిసి ఉమ్మడి కరీంనగర్ వరంగల్ ఖమ్మం జిల్లాల లాజిస్టిక్ మేనేజర్ వి రామారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. కస్టమర్స్ తీసుకెళ్ళని వివిధ రకాల వస్తువులు ఉన్నవి వేలంపాట ఈనెల మార్చి 12 న ఖమ్మం కొత్త బస్టాండ్ కార్గో ఆవరణంలో ఉదయం 11 గంటల నుండి ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. ముందస్తు డిపాజిట్ చెల్లించాల్సిన అవసరం లేదని ఈ బహిరంగ వేలంలో ఎవరైనా పాల్గొనవచ్చు అని తెలియజేశారు.

# క్షయ రహిత సమాజానికి కృషి

**కల్లూరు మార్చి 06(ప్రజా జ్యోతి)**

: మండల పరిధిలోని పేరువంచ గ్రామపంచాయతీ కార్యాలయం నందు,ఖమ్మం జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు,కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్ సహకారంతో,క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి,అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టీబీ నోడల్ అధికారి జి.రామారావు మాట్లాడుతూ టీబీ వ్యాధి అనేది ఒక అంటూ వ్యాధిఅని,గాలి ద్వారా ఒకరు నుండి మరొకరికి వ్యాపిస్తుంది.క్షయ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి లక్షణాలు ఉన్నవాళ్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీ చికిత్స సూపర్వైజర్ వై.సురేష్,ల్యాబ్ సూపర్వైజర్ సంజీవ్ కుమార్, ఏఎన్ఎం పద్మ ఆశ కార్యకర్తలు కామేశ్వరి,వెంకటనర్సమ్మ, ప్రభావతి,మీనా సునీత పాల్గొన్నారు.



## గోపాలరావుపేటలో రేపటి నుంచి తిరు కళ్యాణ మహోత్సవ వేడుకలు

### 9న శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణం

**కూసుమంచి మార్చి 6 ప్రజా జ్యోతి**



కూసుమంచి మండలం జీళ్ళచెరువు పంచాయతీ పరిధిలోని గోపాలరావుపేట గ్రామంలో ఈనెల 8 నుంచి 9 వరకు రెండు రోజులపాటు శ్రీ సీతారామాంజనేయ స్వామి(సంతాన సీతారామ) 21వ వార్షికోత్సవ తిరు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ ప్రతిష్టాపకులు ఇంటూరి శేఖర్ రావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 8న ఉదయం 5:30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు సుందరకాండ శ్రీనివాసరావు టీం తో శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం, సంకీర్తన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈనెల తొమ్మిదిన శ్రీరామ తారక మంత్ర సహిత లక్ష్మీనరసింహ హోమం, పూర్ణాహుతి, పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం 12:30 గంటలకు స్వామివారికి ఎస్.బి. రఘునాథచార్యులు, ముడుంబ శ్రీమన్నారాయణ చార్యులు ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలు హాజరుకావాలని కోరారు.

## ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో మంటల్లో దగ్ధమైన పిఎంఆర్ పరుపుల కంపెనీ.

**కోటి రూపాయలపైనే పరుపులు , మెటీరియల్ మంటల్లో దగ్ధం . భయభ్రాంతులకు గురైన స్థానికులు.**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

మండల కేంద్రమైన తల్లాడ లోని మల్లారం రోడ్డులో పిఎంఆర్ పరుపుల కంపెనీ ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో మంటల్లో దగ్ధమైనట్టు పరుపుల కంపెనీ యజమాని పస్తం మద్దిరామయ్య వివరించాడు. తల్లాడ మండల కేంద్రం సమీపంలోని మల్లవరం రోడ్డులో గల పీఎంఆర్ పరుపుల కంపెనీ ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నికి ఆహుతి అయింది. అగ్ని ప్రమాదంలో పరుపులు విలువైన మిషనరీ వస్తువులు దగ్ధం అయ్యాయని ఈ ప్రమాదంలో కోటి రూపాయల పైన నాష్టం జరిగినట్లు యజమాను వివరించాడు. తల్లాడ మండల కేంద్రం సమీపంలోని మల్లవరం రోడ్డులో గత నాలుగు సంవత్సరాలుగా పిఎంఆర్ పేరుతో పరుపులు తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నానని పరుపులు తయారీ చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా నాలుగు గంటల సమయంలో అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగి కంపెనీలో ఉన్న పరుపులకు పూర్తిస్థాయిలో నిప్పంటుకున్నాయి. దీంతో కంపెనీలో ఉన్న పరుపులు మెటీరియల్ మిషనరీ వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయని కంపెనీ యజమాని పస్తం మద్దిరామయ్య వివరించాడు. స్థానికులు మోటార్ల ద్వారా నీరు చల్లిన దట్టమైన పొగతో పాటు మంటలు ఎగిసిపడటంతో స్థానికులు పోలీసులకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. పిఎంఆర్ పరుపుల కంపెనీ లో సుమారు కోటి రూపాయల పైనే నష్టం వాటిలినట్టు కంపెనీ యజమాను వివరించాడు. ఒకసారిగా దట్టమైన పొగలతో మాటలు సెలవు రావడంతో ఈ ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. తల్లాడ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విధంగా పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డా.కడవెండి వేణుగోపాల్ కుమారుడు వివాహం

### వివాహ వేడుకలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నివారించడంతో ప్రముఖులతో ప్రశంసలు అందుకున్న ప్రకృతి ప్రేమికుడు డా.కడవెండి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

డా. కడివెండి వేణుగోపాల్ కుమారుని వివాహం దేశ వ్యాప్తంగా పలువురు నుంచి శుభాకాంక్షలు అందుకుందని , గవర్నర్లు , ముఖ్యమంత్రుల కుటుంబానికి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారని , ఈ వివాహాన్ని డా. కడవెండి వేణుగోపాల్ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విధంగా నిర్వహించడం జరిగిందని , పాటు , ప్రతి అతిథికి మొక్కలను అందజేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఒక ఉదాహరణగా నిలిచారని , పర్యావరణ పరిరక్షణలో ఆయన చేసిన విశేష సేవలకు అనేక అవార్డులు లభించాయి అని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ డా.కడవెండి వేణుగోపాల్ కుటుంబానికి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారని , డా. కడవెండి వేణుగోపాల్ కుమారుడు శ్రీ చక్రదర్ , చి.ల.సౌ. హసికల వివాహ మహోత్సవం 2025 మార్చి 2న హైదరాబాదులో, మార్చి 4న ఖమ్మంలో జరిగిన సందర్భంగా గవర్నర్ తమ శుభాకాంక్షలను తెలిపారని , ఆయన తన అభినందనల పత్రంలో వివాహ ఆహ్వానాన్ని అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు . అయితే అనివార్య కారణాల వల్ల హాజరుకాలేనందుకు విచారం వ్యక్తం చేస్తూ , నూతన వధూవరులకు సౌఖ్యమైన , ఆనందభరిత దాంపత్య జీవితం సాగాలని ఆకాంక్షించారు . అలాగే దైవ ఆశీర్వాదాలు లభించాలనీ కోరారు . పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డా. కడవెండి వేణుగోపాల్ పర్యావరణ పరిరక్షణలో ఎంతో కీలక పాత్ర పోషించారని తన కుమారుని వివాహ మహోత్సవం అతి వైభవంగా , పలువరు ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడిందని , ఒడిశా హరి బాబు కంభంపాటి కూడా ఈ శుభావసరాన్ని పురస్కరించుకుని డా. కడవెండి వేణుగోపాల్ కుటుంబానికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారని , మార్చి 2 , 2025న హైదరాబాదులో జరిగిన వివాహానికి తమ తరపున హృదయపూర్వక అభినందనలు




తెలియజేస్తూ , వధూవరులకు ఆనందభరిత జీవితం లభించాలని ఆశీర్వదించారని అన్నారు , ఐ ఇ మిజోరం ముఖ్యమంత్రి లాల్దుహోమా డా. కడవెండి వేణుగోపాల్ కుటుంబానికి , కుమారుని వివాహానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారని , ఈ శుభ సందర్భంలో వారు వదూవరులకు కలకాలం శుభసంపదలు , ఆనంద జీవితం లభించాలని ఆకాంక్షించారు . అంతేకాకుండా డా. వేణుగోపాల్ పర్యావరణ పరిరక్షణలో చేసిన విశేష కృషిని కొనియాడుతూ , పట్టుదల , కృషిని అభినందించారని . నాగాలాండ్ లా. గణేశన్ కూడా డా. కడవెండి వేణుగోపాల్ కుటుంబానికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారని , ఈ వివాహం సందర్భంగా వధూవరులకు ప్రేమ , సంతోషాలతో నిండిన దాంపత్య జీవితం లభించాలని ఆశీర్వదించారని , ఐబీ గుజరాత్ ముఖ్యమంత్రి డా. కడవెండి వేణుగోపాల్ కుమారుని వివాహానికి శుభాకాంక్షలు తెలియజేశారని ఈ శుభ సందర్భంలో వదూవరులు ఆనందభరిత జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారని , ఈ సందర్భంగా డా. కడవెండి వేణుగోపాల్ కుటుంబ సభ్యులు వివాహ శుభాకాంక్షలు పంపిన అందరికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు.స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు .

## సార్ . మాకు న్యాయం చేయండి..?

**కూసుమంచి మార్చి 6 ప్రజాజ్యోతి**

కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో 30ఏళ్ల క్రితం ఇళ్ల స్థలాలు కొనుగోలు చేయగా, అట్టి భూమిని ఓ పార్టీకి చెందిన నాయకుడు అది మా భూమి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బాగా డబ్బులు ఉన్న ఆయన నిరుపేదలమైన మమ్మల్ని కోర్టుల చుట్టూ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతూ మమ్మల్ని మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలను బెదిరింపులకు పాల్పడుతున్నాడని, మానసికంగా ఇబ్బందులు గురి చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భూమి విషయంలో మాకు న్యాయం చేయాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరుతున్నామని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకన్ గూడెం గ్రామంలోని సర్వేనెంబర్ 253లో సుమారు 13గుంటల ఖాళీ ఇళ్ల స్థలాన్ని 1992వ సంవత్సరంలో గుట్టె పకీరయ్య మాకు 30 ఏళ్ల క్రితం విక్రయించడం జరిగిందన్నారు. గుట్టె పకీరయ్య దగ్గర నుంచి చిలకబత్తిని విజయకు ఒక కుంట, చిలకబత్తిని రాములు కు రెండు కుంటలు, వీరమల్ల లక్ష్మయ్యకు రెండు కుంటలు, ఎండ్లపల్లి పెద్ద వెంకయ్యకు రెండు కుంటలు, అంబటి శ్రీనుకు రెండు కుంటలు, వీరమల్ల శ్రీనివాసుకు రెండు కుంటలు, కొండ వెంకటేష్ కు రెండు కుంటలు మొత్తం ఏడు మందికి ఆ ఖాళీ స్థలాన్ని విక్రయించడం జరిగిందన్నారు. సుమారు 30 ఏళ్ల క్రితం ఈ భూమిని మేము కొనుగోలు చేశామని, ఈ భూమి కొనుగోలు సమయంలో అన్ని రకాల స్టాంపు కాగితాలు రాసుకోవడం జరిగింది అన్నారు. ఆ భూమికి అడ్డుపడుతున్న నాయకుడు నాడు మేము కొనుగోలు చేసినప్పుడు సాక్షి సంతకం కూడా చేశాడని,ఆ సమయంలో మేము కొన్ని ప్లాట్లకు రిజిస్ట్రేషన్ కూడా చేసుకోవడం జరిగిందన్నారు. ఇన్ని ఏళ్ళపాటు మాట్లాడని ఓ పార్టీ నాయకుడు నాయకన్ గూడెం లో జాతీయ రహదారి మంజూరైన తర్వాత భూములకు రేట్లు పెరిగాయని గత రెండేళ్ల క్రితం ఈ భూమిపైకి వచ్చి చదును చేసే ప్రయత్నం చేశాడని తెలిపారు. ఆ సమయంలో మేము అందరం వ్యతిరేకించడం జరిగిందన్నారు. మా భూమిని గత కొద్ది సంవత్సరాల క్రితం ఎవరికి తెలియకుండా తన కూతురి పేరిట రిజిస్ట్రేషన్ చేసి, ఆ రిజిస్ట్రేషన్ కాపీలు ఆధారంగా ఇది మా భూమి అంటూ కూసుమంచి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని, అప్పుడు పోలీసులు మమ్మల్ని పిలిస్తే మేము మా దగ్గర ఉన్న కాగితాలను చూపించి విషయం తెలియజేశామన్నారు. అప్పుడు పోలీసులు మాకు సపోర్ట్ చేశారని తెలిపారు. కూసుమంచి పోలీస్ స్టేషన్కు కొత్త ఎస్ఐ వచ్చినప్పుడు ఆ వ్యక్తి పోలీస్ స్టేషన్ కి వెళ్లి మాపై ఫిర్యాదు చేయడం అలవాటైపోయిందని, కొత్తగా వచ్చిన ఎస్ఐలు మమ్మల్ని పిలిపించి వివరాలను అడగటం జరిగేదని, అప్పుడు మేము మా దగ్గర ఉన్న ఆధారాలను చూపించే వాళ్ళమని, ప్రతిసారి కూడా పోలీసులు మాకు మద్దతు చెప్పడం జరిగిందన్నారు. పెద్ద మనుషులు కూడా మా వద్ద ఉన్న ఆధారాలను చూసి మాకు న్యాయం చేశారని తెలిపారు. అయితే ఆ పార్టీ నాయకుడు ఇక్కడ ఎవరు సహకరించడం లేదని కోర్టు లో పిటిషన్ వేశారని, కోర్టులో మేము ఎక్కడ గెలుస్తామేమో అని భయంతో, మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. టిఆర్ఎస్ గవర్నమెంట్ లో మాపై ఇబ్బందులు సృష్టించిన ఆ వ్యక్తి మళ్ళీ కాంగ్రెస్ గవర్నమెంట్ రాగానే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వద్దకు, కలెక్టర్కు, గాంధీభవన్ కు, సచివాలయం కు వెళ్లి దరఖాస్తులు చేస్తున్నాడని, మాపై తప్పుడు, అబద్ధపు మాటలు చెబుతున్నాడని, తద్వారా మమ్మల్ని చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన భూమిని అక్రమించేందుకు మాపై కక్ష కట్టి మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులు గురి చేస్తున్నారని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు. ఇరుపక్షాలను పిలిపించి మా వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించి అధికారులతో విచారణ చేయించి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు చిలకబత్తిని విజయ, చిలకబత్తిని రాములు, వీరమల్ల లక్ష్మయ్య, ఎండ్లపల్లి పెద్ద వెంకయ్య, అంబటి శ్రీను, వీరమల్ల శ్రీనివాస్, కొండా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

